# ప్రేమ విహారము

నాజీవితంలో జరిగిన విపరీతపరిణామం అది. ఎన్నటికీ మఱువరానిది. ఇంతకీ కాలం వొక్కరీతిగా నుండదు. ఓడలు బండ్లమీదా వస్తాయి; బండ్లోడలమీదా వస్తాయి. క్షణంలో సుఖి దుఃఖి అవుతున్నాడు; దుఃఖి సుఖిఅవుతున్నాడు. దైవగతి మాన్పడానికి శక్యమవొద్దూ? నాకు పండ్రెండేళ్ళు రాకముందే మేనరికమని వోపురిత్రాడు నామెడకి తగిల్చారు. అప్పటికి సెకండ్‌ఫారం చదువుతున్నాను. "వివాహో విద్యానాశాయ" అని పెద్దలంటారుగాని, అది నాపట్ల సార్థకం కాలేదు. ఎంచేతంటే యుక్తవయస్సులో వివాహం విద్య నాశనమౌతుందిగాని, అది బొమ్మల పెళ్ళిళ్ళకుకూడా అన్వయిస్తుందా? భార్యఅంటే ఎందుకో తెలియనికాలంలో పెళ్ళేఁవిటి? పెడాకులు. ఇంతకీ చెప్పబోయేదేఁవిటంటే స్కూలుఫైనలయేవఱకూ దండయాత్రలు కొట్టకుండా మావూళ్ళోనే యీడ్చేశాను. అక్కడనుండి రాజమండ్రీ ఆర్ట్సుకాలేజీలో ప్రవేశించి ఇంటరు చదువుతున్నాను. ఆకాలంలో మాక్లాసులోనే చదువుతోంది వోఅమ్మాయి. ఆమె మాశాఖే గాని సంఘసంస్కర్తలయింటిబిడ్డ. ఇంకా మేరేజీ కాలేదు. Class Mates గనక అప్పుడప్పుడు పరిచయం కొద్దిగా వుండేది. ఓరోజుసాయంకాలం గోదావరొడ్డున చల్లగాలికోసఁవని వెళ్ళి ఆయిసకతిన్నెలలో కూచుని పుస్తకం చదువుకుంటున్నాను. ఇంతలో ఎక్కడనుండో "హల్లో! మిష్టర్! రామారావ్!" అన్న కోకిలస్వరం వినిపించింది. తిరిగి చూచాను. ఇంకెవరు? ఆ అమ్మాయే. చిరునవ్వుతో వింతశృంగారంతో నాపక్కనే కూచుంది. "ఏమిటాచదవు?" అనుకున్నాను. ఇంతలో చెక్కుబుక్కు తీసి నన్ను కొన్ని క్వశ్చెన్సు అడిగింది. చెప్పాను.

"మీవుపకారం మఱచిపోను" అంది.

"ఈమాత్రానికే?"

"మీకలా తోస్తుందికాని గొప్పకాదూ?" అంది.

"ఒచ్చింది అడిగినవాళ్ళకి చెపితే అరిగిపోతాఁనా?"

"మీరు మొన్న క్లాసులో వేసినప్రశ్నకి డంగైపోయారు స్టూడెంట్సు అంతా."

"ఇదేఁవిటా యీప్రశ్నలు?" అనుకొన్నాను.

"ఏఁవండీ! తెలియని పాయంట్సేఁవేనా చెప్పండి" అంది.

"నీమనస్సులో పెట్టుకుంటే చెప్పడంఏలాగ?"

"థ్యాంక్యూ! నైటున రమ్మన్నారా మీరూముకి? లేక మాయింటికే వస్తారా?" అంది అతిచనువుగా.

"ఓహో! ముదిరిందే" అనుకొని రమ్మంటే బాగోదని 'నేనే వస్తానులే' అన్నా.

"మఱిచిపోకండే?" అంది లేస్తూ.

"అలాగే!" అన్నాను నవ్వుతూ.

* * *

అన్నటైముకి సరిగ్గా వెళ్ళాను. ఈజీచైరులో పడుకొని ఏదోచదువుకుంటూంది. నన్ను చూచి చట్టున లేచి షేక్‌హేండిచ్చి వోసోటా కూచోపెట్టింది. ఇంతలో ఆమెఫాదరుకాబోలు వచ్చి "ఏవూరండీ?" అన్నాడు.

"రామచంద్రపురం" అన్నాను.

"మీయింటిపేరు?"

"వారణాశివారు."

"మావారే! మీసేమండీ?"

"రామారావంటారు." ఇంతలో ఆఅమ్మా

యందుకొని "నాన్నగారూ! మాంచి తెలివైన వారు సుమండీ, మాళ్లానే చదువుతున్నారు" అంది.

"అలాగా?" అన్నాడాయన భ్రూభంగం చేస్తూ.

"ఏమండీ! టీ తాగుతారా?" అంది.

„ఇదేమిటీ అర్థంలేని ప్రశ్నలు? ఇప్పుడు టీ యేమిటి?" అనుకొని 'అక్కర్లే' దని చెప్పాను.

„అబ్బ! పుచ్చుకోండి" అంటూ తెచ్చింది. బాగోదని తాగాను. అప్పుడు పద్మ నోట్సు కొన్ని నాదగ్గిర తెలుసుకొని ఆమీద బాతా ఖానీ వేసింది. అలా కొంతసేపు బాతాఖానీ కొట్టి నారూము కొచ్చేశాను. క్రమేణ వారికు టుంబంతో బాగా పరిచయం అయిపోయింది. రోజుకోమారేనా వెళ్ళేవాణ్ణి. ఇలా కొంత కాలం వయింది. పరీక్షలైనాయి. ఇంటికొచ్చేదాం అను కున్నాను. ఎలా తెలిసిందో? రమ్మని కబురు. వెళ్ళాను.

„ఏమండీ! మీరూరు వెళ్తూంటగాదూ?" అంది పద్మ ఎదురుగావచ్చి.

„ఔను."

„మాయింట్లో వోరోజేనా వుండకుండానే?" అంది.

„ఉండడానికేం! ఎప్పుడేనా వుండొచ్చు" అన్నా.

„వీల్లేదు, ఈరోజు మాయింట్లో వుండిపో వాలి." అని పద్మతండ్రి బజార్లోకి కాబోలు వెళ్ళి పోయాడు

ఇంక బెట్టుసరిచేస్తే బాగుండదని "అలాగే" అని అక్కడున్న My Magazine తీసి చదువు తూ కూచున్నాను. ఇంతలో వచ్చింది పద్మ. రోజూకన్న వింతసౌందర్యం కనుపించిం దాము ఖంలో. ఆ సోగకన్నులు, ఆ మోడర్న్ ఫేషన్ గా దువ్వి జడవేయబడ్డ కురులు, కట్టిన బెనా రసుసిల్కు చీరమీద చెంకీపువ్వుల చెమక్. ఇం తకీ లవ్ కి లాక్సు అయిన లోలక్కులూ నన్నా కర్షించాయి.

„రా! పద్మా!" అన్నా వణుకుతూ.

„ఓహో!" అంటూ నాపక్కనే కూచుంది.

„పద్మా! మీఫాద రెక్కడ?" అన్నా మాట్లాడ్డం తోచక.

„ఏం? ఇప్పటినుంచీ 'రారు" అంది న వ్వుతూ.

„సరే!" అన్నాను పైమాట తోచక.

ఇంతలో పద్మ మరీదగ్గరగా వచ్చి „రామా రావ్! స్త్రీకి ప్రియమైన వస్తు వేది?" అంది ఏకవచనప్రయోగంతో.

„అనుకూలుడగు భర్త" అన్నాను ఆశగలిగి.

„మరి పురుషునకో?" అంది.

„పైయుక్తే."

„పురుషునికికూడ అనుకూలుడైన భర్తేనా?", అంది విరగబడి నవ్వుతూ.

„భార్య అన్నమాట" అన్నాను కోపం అభి నయిస్తూ.

„మూతి ముడిచేశారేం? కోపమొచ్చిందా?"

„ఎందుకు కోపం?"

„అయితే నాకు పరీక్షల్లో తర్ఫీదుచేసినందుకు మీఋణం తీర్చుకోలేననుకుంటాను."

„ఆ సదానివి నీవేమిస్తావు" అన్నాను.

„నేనిచ్చేబహుమతి మీకు తెలియనిదా? ఇదిగో......" అంది.

నాకు కళ్ళు మసకలు కమ్మాయి. ఈప్రపం చాన్నే మరిచిపోయా. అలా యెంతసేపున్నానో నాకే తెలియలా. „భోజనానికి లేవోయ్" అన్న

మాటకి కళ్ళు విప్పాను. ఏఁవుంది? నావాళ్ళో పద్మ తన్మయావస్తలో పడుక్కునేవుంది ఎదురుగా ఆమెఫాదరు నిలుచున్నాడు నవ్వుతూ. ఇంతలో పద్మకూడా లేచింది. భోజనా లయ్యాయి. "నేను వెళుతున్నా" నన్నా.

"సమ్మరుకి యిక్కడుండరా?" అన్నా డాయన.

"ఏనుంది" అన్నాను.

"మమల్ని మఱచిపోకండేం?" అంది పద్మ. నేను మాపూరు వచ్చాను. నాకోసఁవే కాచుకు కూర్చున్నారుగాబోలు! నా యెఱగనిభార్యనూ నన్నూ తోసేశారు గదిలో. శెలవులాఖరువఱకూ అక్కడేవుండి తిరిగి రాజమండ్రీ వచ్చాను. 'నువ్వు హోటల్లో భోంచెయ్యవ' ద్దని వంటనెవం పెట్టి నాభార్యనకూడా పంపేశారు. పేటలో వో యిల్లు తీసుకొని అందులో కాపరం పెట్టాను. స్కూళ్ళు తెఱిచారు. కాలేజీకి వెళ్ళాను. నేననుకొన్న నా ప్రేమైకనిధానము కనపడలేదు. 'ఏంచెప్మా!' అని వారింటికి వెళ్ళాను. అనంతపురం ట్రాన్సుఫరయినట్టు చెప్పారు. ఇంకేఁవుంది? నిలువున నీరయిపోయాను. పోదాఁవంటే యీగుదిగట్టోటి నామెడకు తగిలాప్పారు. ఆవిచారంచేత యింటికొచ్చి పడుకున్నాను. భోజనానికి పిలుపు. 'రా' నన్నాను. పూర్వకాలపుస్త్రీలకుండు భక్తిశ్రద్ధలతో నాభార్య వచ్చి నన్ను బ్రతిమాలి భోజనానికి లేవనెత్తింది. నావిచారం తెలుసుకొని అతిజాగ్రత్తగా సదుపాయంచేసింది. ఇప్పుడు నేను బి. ఏ. చదువుతూన్నా. ఇంతవఱకూ ఎక్కడున్నదీ వొక్కలెటరేనా లేదు పద్మదగ్గఱనుండి. క్రమేపి పద్మ కామ్యరూపం నా హృదయంలోంచి వెళ్ళిపోయింది ఆస్థానంలో వేళ్ళుపాఱి నాటుకుపోయింది నాభార్యాసుబ్బులు భక్తిస్వరూపం. ఇంకేఁవుంది? మామూలు నా సుబ్బులూ నేనూను. కొత్తవింత లేఁవుంటాయి? శెలవు.

అయ్యలసోమయాజుల సుబ్బారావు.

---

# కులధర్మము.

పూర్ణచంద్రుడు, ప్రశాంతమయిన తన కిరణములను, నలుదిక్కులను ప్రసరింపజేయుచుండెను. అది అర్ధరాత్రిసమయము. ఒక ముసలివాడు తన ముద్దులకూతునితో, తనకు వసతిగా యేర్పరుచుకున్న, చుట్టుగుడిసెకు అయిదారు గజముల దూరమునవున్న యిసుకతిన్నెలుమీదగూర్చుని, యీవిధముగా సంభాషణ మొదలుపెట్టెను.

ముసలివాడు—అమ్మాయి! ముద్దులతల్లీ! యీ అర్ధరాత్రి యెంతఆనందకరముగా వున్నదో చూడుము.

కూతురు—అవును బాబా! కాని నీవు విచారముగానున్నట్లు నీముఖమునందు కనిపించుచున్నది. దానివృత్తాంతము నాకు తెలియజేయుము.

ముస—విచారము లేదు. యేమీ లేదు.

కూతు—నేను నమ్మను. నీయొక్క విచారమునకు హేతువు తెలియజేసినయెడల, నేను దిగులుబొందెద ననుకొంటివి. నీవు నీవిచారమునకు గారణము తెలియజేయనియెడల అంతకు రెండింతలుబాధ గలుగును.